## రక్తదానంపై ప్రజల్లో
# అవగాహన కల్పించాలి

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రశంసనీయం

- 57వ సారీ రక్తదానం చేసిన ఏలేటి రాజశేఖర్ రెడ్డి.
- ప్రపంచ రక్త దాతల దినోత్సవం సభలో పాల్గొన్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల
- ప్రశంసా పత్రాలు అందజేత

4




www.siridaily.com

RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice వార్తపత్రిక

సోమవారం
15-06-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 160

MEDAK, SANGAREDDY, SIDDIPET

పేజీలు : 4




# అధికారుల కళ్ల ముందే అక్రమ నిర్మాణాల రాజ్యం!

## సర్కిల్ ఆఫీస్ వెనకాలే ఐదు అంతస్థుల భవనాలు

- పదుల సంఖ్యలో కొనసాగుతున్న నిర్మాణాలు
- నాలా, బఫర్ జోన్‌ల ఆక్రమణలపై ఆరోపణలు
- అనుమతులపై వ్యక్తమవుతున్న సందేహాలు
- పర్యవేక్షణపై తలెత్తుతున్న ప్రశ్నలు

రామచంద్రపురం, జూన్ 14 (సిరి న్యూస్):

సర్కిల్ కార్యాలయం చుట్టుపక్కలే అక్రమ నిర్మాణాల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారుల కళ్ల ముందే పెద్ద ఎత్తున నిర్మాణాలు సాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా ఈ ప్రాంతంలో పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. తెల్లాపూర్ డివిజన్‌లో సర్కిల్ కార్యాలయం వెనకాలే పదుల సంఖ్యలో నిర్మాణాలు కొనసాగుతుండటంపై స్థానికంగా తీవ్ర చర్చ సాగుతోంది. ముఖ్యంగా ఐదు అంతస్థుల వరకు భవనాలు నిర్మితమవుతుండటంతో వాటి అనుమతులు, నిర్మాణ నిబంధనల అమలుపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

3

### మెదక్ విద్యుత్ డివిజన్‌లో...

## స్పాట్ బిల్లింగ్ నియామకాలపై
# వివాదం

- పారదర్శకతకు తూట్లు..
- క్షేత్రస్థాయి సిబ్బందిని పక్కన పెట్టి నియామకాలా?



4

మెదక్ జిల్లా విద్యుత్ డివిజన్ పరిధిలో స్పాట్ బిల్లింగ్ ఆపరేటర్ల నియామకాల అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈలు) తమ ఇష్టానుసారంగా స్పాట్ బిల్లింగ్ ఆపరేటర్లను ఎంపిక చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నియామకాల ప్రక్రియలో పారదర్శకత లోపించిందని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగుల అభిప్రాయాలను పూర్తిగా విస్మరించారని ఉద్యోగ వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. విద్యుత్ శాఖలో స్పాట్ బిల్లింగ్ వ్యవస్థ అత్యంత కీలకమైనది. వినియోగదారుల వద్దనే మీటర్ రీడింగ్ నమోదు చేసి వెంటనే బిల్లులు జారీ చేయడం ద్వారా ఆదాయ వసూళ్లు వేగవంతమవుతాయి. అలాంటి బాధ్యతాయుతమైన వ్యవస్థలో ఆపరేటర్ల ఎంపిక కూడా నిష్పక్షపాతంగా, నిబంధనలకు అనుగుణంగా జరగాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం జరుగుతున్న నియామకాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగుల కథనం ప్రకారం, ఇటీవల చేపట్టిన నియామకాలలో అనుభవజ్ఞులను విస్మరించి, కొందరు అధికారులకు అనుకూలంగా ఉన్న వ్యక్తులను ఎంపిక చేశారని ఆరోపిస్తున్నారు.

మెదక్ ప్రతినిధి, జూన్ 14(సిరిన్యూస్)

# హమ్మయ్య..!
## బడిగంట మోగింది..
### పిల్లల గోలకు బ్రేక్

- ఆటపాటలకు స్వస్తి.. చదువుల బాట పట్టిన చిన్నారులు
- వేసవి సందడి ముగిసింది.. మళ్లీ బడిబాట మొదలైంది

- పలక, బలపం పట్టి పాఠశాలలకు విద్యార్థుల పరుగులు
- 52 రోజుల సెలవులకు ముగింపు.. నేటి నుంచి బడిగంటలు
- హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు
- అల్లరి నుంచి అక్షరాల వైపు.. చిన్నారుల అడుగులు

2



# హమ్మయ్య..!

## బడిగంట మోగింది..

## పిల్లల గోలకు బ్రేక్



- ఆటపాటలకు స్వస్తి.. చదువుల బాట పట్టిన చిన్నారులు
- వేసవి సందడి ముగిసింది.. మళ్లీ బడిబాట మొదలైంది
- పలక, బలపం పట్టి పాఠశాలలకు విద్యార్థుల పరుగులు
- 52 రోజుల సెలవులకు ముగింపు.. నేటి నుంచి బడిగంటలు
- హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు
- అల్లరి నుంచి అక్షరాల వైపు.. చిన్నారుల అడుగులు

**గుమ్మడిదల, సిరి న్యూస్ :** వేసవి సెలవులు ముగియడంతో నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభమవుతున్నాయి. సుమారు 52 రోజులుగా ఆటపాటలు, సందడి, అల్లరితో కాలం గడిపిన విద్యార్థులు మళ్లీ చదువుల బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. బడిగంట మోగడంతో పలక, బలపం, పుస్తకాలతో విద్యార్థులు పాఠశాలలకు పయనమవుతున్నారు. వేసవి సెలవుల సమయంలో ఇంటి వద్ద పిల్లల సందడి, అల్లరి, ఆటపాటలతో తల్లిదండ్రులు బిజీగా గడిపారు. చిన్నారుల అల్లరిని భరించలేక ఇబ్బందులు పడ్డ తల్లిదండ్రులు పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతున్న నేపథ్యంలో హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకుంటున్నారు. మరోవైపు స్నేహితులను, ఉపాధ్యాయులను కలుసుకునేందుకు విద్యార్థులు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

### పిల్లల అల్లరిని భరించలేని

ఒకరిద్దరు పిల్లలను చూసుకోవడమే తల్లిదండ్రులకు కష్టంగా అనిపించే పరిస్థితుల్లో, వందలాది మంది విద్యార్థులను ఒకేచోట క్రమశిక్షణతో నడిపించడం ఉపాధ్యాయుల ఓర్పు, సహనానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు ఆటపాటలకు స్వస్తి పలికి విద్యాభ్యాసంపై దృష్టి సారించనున్నారు. పాఠశాలల పునఃప్రారంభంతో గ్రామాలు, పట్టణాల్లో మళ్లీ బడిబాట సందడి నెలకొంది. కొత్త పుస్తకాలు, కొత్త ఆశయాలతో విద్యార్థులు విద్యా ప్రస్థానాన్ని ప్రారంభించగా, తల్లిదండ్రులు వారి భవిష్యత్తు విజయాల కోసం ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుగుణంగా విద్యా కార్యక్రమాలు ప్రారంభిస్తున్నారు. పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే విద్యాసంస్థల్లో పరిశుభ్రత పనులు చేపట్టారు. తరగతి గదుల శుభ్రత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.






# చివరి దశలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

- 428 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత.
- ధాన్యం కొనుగోలు రైతులకు 786.06 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి .
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



రామాయంపేట, (మెదక్) జూన్ 14 (సిరి న్యూస్) మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే వరకు 91,577 మంది రైతుల నుంచి 4,03,545.040 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, 73,429 మంది రైతుల బ్యాంకు ఖాతాలో 786.06 కోట్ల రూపాయలు చెల్లింపులు జరిపామన్నారు. ఇప్పటి వరకూ 428 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేశామన్నారు. రైతులు అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# అసెంబ్లీ రద్దు చేస్తే బీజేపీ ఎంపీలు రాజీనామాకు సిద్ధం

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు



రామాయంపేట,(మెదక్) జూన్ 14 (సిరి న్యూస్) ఆదివారం నాడు మెదక్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీని రద్దు చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలని సవాల్ విసిరిన రఘునందన్ రావు, అలాంటి పరిస్థితి వస్తే తెలంగాణలోని బీజేపీకి చెందిన ఎనిమిది మంది ఎంపీలు రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారని ప్రకటించారు. కాంగ్రెస్ ఎంపీలు రాజీనామా చేయాల్సిన అవసరం లేదని, కేవలం అసెంబ్లీని రద్దు చేసి ప్రజల తీర్పు కోరాలని అన్నారు. రాష్ట్రంలో రైతులు ధాన్యం విక్రయాలు, బ్యాంకు చెల్లింపుల విషయంలో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మాటలకే పరిమితం కాకుండా తన సవాల్‌ను స్వీకరించాలని రఘునందన్ రావు కోరారు.

# 405 వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమం

తూప్రాన్ జూన్ 14 సిరి న్యూస్ : తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 405 వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమం ఆదివారం.6 వార్డులోని గంగిరెద్దుల కాలనీలో చేపట్టారు. ప్లాస్టిక్ ను, చెత్తాచెదారాన్ని తొలగించి. సిసి రోడ్లను చీపుర్లతో ఊడ్చి శుభ్రపరచారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులను సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ కోరారు.గ్రామాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా పంచాయతీ పాలకవర్గం, మెకిన్ యువత పనిచేస్తున్నట్లు సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తెలిపారు కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు





# పెన్నార్ కార్మికులకు బి.ఆర్.టి.యు అండ

- ఎన్నికల్లో బి.ఆర్.టి.యు గెలుపుకు మద్దతు కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, జూన్ 14, (సిరి న్యూస్): పెన్నార్ పరిశ్రమ కార్మికుల సంక్షేమానికి బి.ఆర్.టి.యు యూనియన్ అండగా నిలుస్తూ మెరుగైన వేతన ఒప్పందాలు సాధించిందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బి.ఆర్.టి.యు (పెన్నార్ ఇండస్ట్రీస్) సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా యూనియన్ కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ విశ్వాసాన్ని పొందిందని తెలిపారు. వేతన ఒప్పందం, ఇన్సూరెన్స్, అడ్వాన్స్‌లు, సెలవులు వంటి కీలక సంక్షేమ చర్యలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 20న జరగనున్న గుర్తింపు ఎన్నికల్లో గంట గుర్తుకు ఓటు వేసి బి.ఆర్.టి.యు యూనియన్‌ను గెలిపించాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో యూనియన్ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



# అధికారుల కళ్ల ముందే అక్రమ నిర్మాణాల రాజ్యం!

## సర్కిల్ ఆఫీస్ వెనకాలే ఐదు అంతస్థుల భవనాలు

- పదుల సంఖ్యలో కొనసాగుతున్న నిర్మాణాలు
- నాలా, బఫర్ జోన్‌ల ఆక్రమణలపై ఆరోపణలు
- అనుమతులపై వ్యక్తమవుతున్న సందేహాలు
- పర్యవేక్షణపై తలెత్తుతున్న ప్రశ్నలు











రామచంద్రపురం, జూన్ 14 (సిరి న్యూస్): సర్కిల్ కార్యాలయం చుట్టుపక్కలే అక్రమ నిర్మాణాల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారుల కళ్ల ముందే పెద్ద ఎత్తున నిర్మాణాలు సాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా ఈ ప్రాంతంలో పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. తెల్లాపూర్ డివిజన్‌లో సర్కిల్ కార్యాలయం వెనకాలే పదుల సంఖ్యలో నిర్మాణాలు కొనసాగుతుండటంపై స్థానికంగా తీవ్ర చర్చ సాగుతోంది. ముఖ్యంగా ఐదు అంతస్థుల వరకు భవనాలు నిర్మితమవుతుండటంతో వాటి అనుమతులు, నిర్మాణ నిబంధనల అమలుపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానికుల వాదన ప్రకారం, కార్యాలయం పరిసర ప్రాంతాల్లోనే భారీ స్థాయిలో నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణాలకు అవసరమైన అనుమతులు ఉన్నాయా, నిబంధనల ప్రకారం పనులు జరుగుతున్నాయా అనే అంశాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కొన్ని నిర్మాణాలు నాలా బఫర్ జోన్‌లను ఆక్రమించి చేపడుతున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చకు దారితీశాయి. బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నాయా, పర్యావరణ మరియు నిర్మాణ నిబంధనలను ఉల్లంఘించారా అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు. సాధారణంగా చిన్నపాటి నిర్మాణాల విషయంలో వెంటనే స్పందించే అధికారులు, ఇక్కడ కొనసాగుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిర్మాణాలకు సంబంధించి ఫిర్యాదులు వెళ్లినప్పటికీ వాటిపై స్పష్టమైన చర్యలు కనిపించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలు పాటించే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ, భారీ నిర్మాణాల విషయంలో మాత్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నాలా బఫర్ జోన్‌ల ఆక్రమణలు, నిర్మాణ నిబంధనల అమలుపై ఉన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు అధికారులు సమగ్ర పరిశీలన చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సర్కిల్ కార్యాలయం వెనకాల కొనసాగుతున్న నిర్మాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మెదక్ విద్యుత్ డివిజన్‌లో...

# స్పాట్ బిల్లింగ్ నియామకాలపై వివాదం

- పారదర్శకతకు తూట్లు..
- క్షేత్రస్థాయి సిబ్బందిని పక్కన పెట్టి నియామకాలా?



**మెదక్ ప్రతినిధి, జూన్ 14(సిరిన్యూస్):** మెదక్ జిల్లా విద్యుత్ డివిజన్ పరిధిలో స్పాట్ బిల్లింగ్ ఆపరేటర్ల నియామకాల అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈలు) తమ ఇష్టానుసారంగా స్పాట్ బిల్లింగ్ ఆపరేటర్లను ఎంపిక చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నియామకాల ప్రక్రియలో పారదర్శకత లోపించిందని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగుల అభిప్రాయాలను పూర్తిగా విస్మరించారని ఉద్యోగ వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. విద్యుత్ శాఖలో స్పాట్ బిల్లింగ్ వ్యవస్థ అత్యంత కీలకమైనది. వినియోగదారుల వద్దనే మీటర్ రీడింగ్ నమోదు చేసి వెంటనే బిల్లులు జారీ చేయడం ద్వారా ఆదాయ వసూళ్లు వేగవంతమవుతాయి. అలాంటి బాధ్యతాయుతమైన వ్యవస్థలో ఆపరేటర్ల ఎంపిక కూడా నిష్పక్షపాతంగా, నిబంధనలకు అనుగుణంగా జరగాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం జరుగుతున్న నియామకాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగుల కథనం ప్రకారం, ఇటీవల చేపట్టిన నియామకాలలో అనుభవజ్ఞులను విస్మరించి, కొందరు అధికారులకు అనుకూలంగా ఉన్న వ్యక్తులను ఎంపిక చేశారని ఆరోపిస్తున్నారు. "రోజూ ప్రజల మధ్య పనిచేసేది మేమే. ఎవరు పనికి పనివారో మాకు తెలుసు. అయినా మా అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం బాధాకరం" అని ఒక ఉద్యోగి పేర్కొన్నారు.ఇక గతంలో జరిగిన పరిణామాలు కూడా ప్రస్తుతం చర్చకు వస్తున్నాయి. రెండు మూడు సంవత్సరాల క్రితం ఒక కాంట్రాక్టర్ ద్వారా కొంతమంది స్పాట్ బిల్లింగ్ ఆపరేటర్లను నియమించగా, వారి నుంచి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు అప్పట్లో వెలుగులోకి వచ్చాయి. అనంతరం ఆ కాంట్రాక్టర్ వ్యవస్థ నుంచి తప్పుకోవడంతో పలువురు యువకులు నష్టపోయినట్లు చెబుతున్నారు. ఆ ఘటన నుంచి పాఠాలు నేర్చుకోవాల్సిన అధికారులు మళ్లీ అదే తరహా విమర్శలకు తావిచ్చే విధంగా వ్యవహరిస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ప్రస్తుతం జరుగుతున్న నియామకాలలో గతంలో పనిచేసి అనుభవం సంపాదించిన వారికి అవకాశం ఇవ్వకుండా పూర్తిగా కొత్తవారిని తీసుకోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనుభవం ఉన్నవారిని పక్కన పెట్టడం వెనుక కారణాలేమిటని ఉద్యోగులు నిలదీస్తున్నారు. గతంలో సమర్థవంతంగా పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సేవల నాణ్యత మెరుగుపడుతుందని వారు సూచిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సేవల నిర్వహణలో స్పాట్ బిల్లింగ్ ఆపరేటర్ల పాత్ర అత్యంత కీలకం. సరైన శిక్షణ, అనుభవం లేని వ్యక్తులు బాధ్యతలు చేపడితే బిల్లింగ్ లోపాలు, ఆదాయ నష్టం, వినియోగదారుల ఇబ్బందులు పెరిగే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.మరోవైపు, క్షేత్రస్థాయి ఉద్యోగులు తమను పూర్తిగా పక్కన పెడుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "మా సూచనలకు విలువ ఇవ్వడం లేదు. మాతో చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇది శాఖలో సమన్వయాన్ని దెబ్బతీస్తోంది" అని వారు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకుని నియామకాల ప్రక్రియపై సమగ్ర విచారణ జరపాలని ఉద్యోగులు, స్థానికులు కోరుతున్నారు. స్పష్టమైన మార్గదర్శకాలతో, అర్హతలు మరియు అనుభవాన్ని ప్రామాణికంగా తీసుకుని పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.మొత్తానికి, మెదక్ విద్యుత్ డివిజన్‌లో స్పాట్ బిల్లింగ్ ఆపరేటర్ల నియామకాలపై నెలకొన్న వివాదం శాఖలో పారదర్శకత, సమన్వయం, బాధ్యతాయుత వ్యవహారంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ అంశంపై ఉన్నతాధికారులు స్పందించి న్యాయమైన నిర్ణయాలు తీసుకుంటేనే ఉద్యోగుల్లో విశ్వాసం పెరిగి, వినియోగదారులకు మెరుగైన సేవలు అందే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రశంసనీయం

- 57వ సారీ రక్తదానం చేసిన ఏలేటి రాజశేఖర్ రెడ్డి.
- ప్రపంచ రక్త దాతల దినోత్సవం సభలో పాల్గొన్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల
- ప్రశంసా పత్రాలు అందజేత



**రామాయంపేట, జూన్ 14 (సిరి న్యూస్)** రక్తదానం ప్రాణ దానమని, రక్తం దానం చేస్తే ముగ్గురు నుంచి నలుగురికి ప్రాణదానం చేసిన వారు అవుతారని, ప్రమాద పరిస్థితుల్లో రక్త మందక చాలామంది మృత్యువు అంచున పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు శివ ప్రతాప్ శుక్ల అన్నారు. ఆదివారం నాడు ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని రాజ్ భవన్ సంస్కృతి భవన్లో జరిగిన రక్తదాన శిబిరంలో మెదక్ జిల్లా రామాయంపేట వాస్త వ్యుడు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి 57 వ సారి రక్తదానం చేయగా,తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల రక్తదాన శిబిరాన్ని సందర్శించి, రాజశేఖర్ రెడ్డిని అభినందించి, ప్రశంసా పాత్రాన్ని అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగా ణ రాష్ట్ర చైర్మన్ డి.దాన కిషోర్, సీ.ఈ.వో ప్రొఫెసర్ ఏ. శ్రీ రాము లు, కామారెడ్డి ఆర్కే సంస్థల అధి నేత ఎం.జైపాల్ రెడ్డి లు పా ల్గొనగా ,తెలంగాణ రాష్ట్రంలో ని వివిధ జిల్లాల నుంచి అత్యధిక మార్లు రక్తదానం చేసిన రక్తదాతలను, సహకరించిన దాతలను గవర్నర్ సన్మానించడం జరిగింది.





రామాయంపేట కు చెందిన రాజశేఖర్ రెడ్డికి గవర్నర్ ప్రశంసా పత్రం ఇవ్వడం పట్ల పలువురు అర్జున్ వ్యక్తం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కా ర్యవర్గ సభ్యులు సింగం శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, జిల్లా కోశాధికారి డి.జి. శ్రీనివాస శర్మ, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, సత్యం, కైలాస్, తోట శ్రీనివాస్, దామోదర్ రావు, సతీష్, రమేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# ఆపదలో ఉన్న కుటుంబాలకు భరోసా

- -13 మందికి రూ. 6.64 లక్షల సిఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రామచంద్రపురం, జూన్ 14, (సిరి న్యూస్): పటాన్‌చెరు నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందుల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కీలక అండగా నిలుస్తోందని కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన తన నివాసంలో నియోజకవర్గానికి చెందిన 13 మంది లబ్దిదారులకు మొత్తం రూ. 6,64,500/-విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం, ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక పెద్ద ఆసరాగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు . పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో తాను అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.